క్లుప్తంగా

బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి

ఆలేరురూరల్ : బీసీలు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పేరపు రాములు అన్నారు. మంగళవారం మండలంలోని మంతపురి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కమ్మంపల్లి శ్రీరాములు, వెంకటచారీ, ఉప్పలయ్య, పేరపు స్వామి, సత్తయ్య, సిద్దులు లక్ష్మణ్, రామనర్సయ్య పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మోత్కూరు : అఖిల భారత యాదవ మహాసభ మండల కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎలుగు సోమయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా అవిశెట్టి స్వామి, ప్రధాన కార్యదర్శిగా కన్నెబోయిన లింగం యాదవ్, యువజన మండల కమిటీ అధ్యక్షుడిగా జంగ సతీష్, కార్య నిర్వాహక అధ్యక్షుడిగా శ్రీరాముల నరేష్, ప్రధాన కార్యదర్శిగా దొండ శ్రీశైలం ఎన్నికయ్యారు. మండల విద్యావంతుల వేదిక అధ్యక్షుడిగా పురుగుల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా లొడంగి లింగస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీ రాజమాత ఫౌండేషన్ సభ్యులకు ఎక్సలెన్స్ అవార్డు

మోత్కూరు: మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన శ్రీరాజమాత ఫౌండేషన్ సభ్యులకు బెంగళూరుకు చెందిన గోల్డెన్ కేర్ క్లబ్ వారు మహాత్మాగాంధీ నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు–2023 అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మనోజ్‌కుమార్‌రెడ్డి, ఎడ్యుకేషన్ సెంటర్ టీచర్ ఎన్. శ్రావ్యారెడ్డి, ఎడ్యుకేషన్ టీం సభ్యులు స్ఫూర్తి, శ్రీజ, కీర్తి, గ్రీష్మా, చందురెడ్డి ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు.

బీఆర్‌ఎస్‌ను మరింత బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న శ్రీధర్‌గౌడ్

యాదగిరిగుట్ట: బీఆర్‌ఎస్‌ను మరింత బలోపేతం చేయాలని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి పిలుపునిచ్చారు. మంగళవారం మయూరి గ్రాండ్స్‌లో ఏర్పాటు చేసిన వార్డు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పట్టణ కార్యదర్శులు పేరబోయిన సత్యనారాయణ, గడ్డం చంద్రం, నాయకులు శిఖ శ్రీనివాస్‌గౌడ్, ఆవుల సాయి యాదవ్, దేవపూజ అశోక్, బరిగే జానీ, శ్రీనివాస్‌రెడ్డి, అంకం నర్సింహ, కాంటేకార్ పవన్, అన్నందాసు సుజాత, క్లౌం స్వాతి, ముక్కెర్ల అండాలు, నర్సింహారెడ్డి, బండ రామస్వామి, దావూద్, భాస్కర్‌రెడ్డి, వీరేష్, బాలయ్య పాల్గొన్నారు.

వయోవృద్ధుల దినోత్సవం

భువనగిరి : అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని మంగళవారం రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజన్స్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పడమటి జగన్మోహన్‌రెడ్డి, కార్యదర్శి ఆగేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్, బాలయ్య యాదవ్, గడ్డం జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

వృద్ధులకు చేతి కర్రలు అందజేత

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి గ్రామంలోని వృద్ధులకు మంగళవారం బెస్ట్ సేవా సొసైటీ సభ్యులు లకుమారపు శ్రీనివాస్, సునీతా సహకారంతో చేతి కర్రలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సోసైటీ ఆర్గనైజర్ వేముల సైదులు, యాదయ్య, జగన్, పాండు, శివకుమార్, మల్లేష్, చంద్రయ్య పాల్గొన్నారు.

మదర్ డెయిరీని నిర్వీర్యం చేసేందుకు కుట్ర

ఆలేరురూరల్ : మదర్ డెయిరీని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, పాలసంఘం చైర్మన్ గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని స్థానిక పాల సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈకార్యక్రమంలో పాల సంఘం చైర్మన్లు ధరావత్ కృష్ణ, కొండల్‌రెడ్డి, ఎంపిపి గందమల్ల అశోక్, కాంగ్రెస్ నాయకులు టౌన్ అధ్యక్షుడు ఎం.ఎ ఎజాజ్, కలకుంట్ల లోకేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆలేరురూరల్ : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మొరిగాడి రమేష్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో లక్ష్మి, బాలమణి, వస్పరి విజయ, మంజుల రేణుక, మనోరమ, అనూష, సరిత పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

ఆత్మకూరు(ఎం): ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషి చేస్తుందని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్య, రాష్ట్ర నాయకులు యాస పద్మారెడ్డి అన్నారు. మంగళవారం పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మజ్జిగ లక్ష్మణ్, వెంకన్న, సతీష్, స్వామి, పాండురంగం, రాజేశ్వరి పాల్గొన్నారు.

సబ్బండవర్గాల సంక్షేమమే ధ్యేయం

భూదాన్‌పోచంపల్లి : సబ్బండవర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఇంద్రియాల, శివారెడ్డిగూడెం గ్రామాల్లో రూ. 4.40 కోట్లతో మూసీపై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే జలాల్‌పురం, మెహర్ నగర్, భీమనపల్లి, కనుముకుల, జిబ్లక్‌పల్లి, వంక మామిడి గ్రామాలలో సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ధర్మారెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్‌ఎంపీపీ పాక వెంకటేష్, సర్పంచుల, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవిశ్రీశైలం గౌడ్, సర్పంచులు దొడ్డి అలివేలు, పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, పర్నె రజిత మల్లారెడ్డి, సిర్పంగి స్వాతివెంకటేష్, కంటి రాములు, కోట అంజిరెడ్డి, చిన్నలచ్చి లింగస్వామి, బొడిగె శంకరయ్య, ఎంపీటీసీలు యాదగిరి, అమృతమ్మ, రావుల శ్రీదేవి, పీఏసీఎస్ చైర్మన్ కె. భూపాల్‌రెడ్డి, రావుల శేఖర్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, మాజీ సర్పంచ్ బండి కృష్ణ, నోముల మాధవరెడ్డి, ముత్యాల మహిపాల్ రెడ్డి, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, లింగస్వామి, నారి రాజేందర్, సుర్వి కాటంరాజు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



భువనగిరిటౌన్ : అండర్‌గ్రౌండ్ డ్రైయినేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గణనాథుడికి పూజలు

వలిగొండ : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో చాలెంజ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కుంభం శ్రీ రామ్ రెడ్డి, ఎంపీపీ నూతి రామేష్ , మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్దన్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, కొమురెల్లి సంజీవరెడ్డి, మద్దేల సందీప్, ఎమ్మె లింగస్వామి, పాల్గొన్నారు.

మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో వివిధ వార్డుల్లో చేపట్టిన పలు అబివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దశల వారీగా మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, కమిషనర్ నాగిరెడ్డి, వైస్‌చింతల కిష్టయ్య ఉన్నారు.

వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్‌లు కలిగిఉండాలి

భువనగిరి : వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్‌లు కలిగిఉండాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 2500 మంది యువతి, యువకులకు సొంత నిధులతో మంగళవారం స్థానిక ఏకే ప్యాలేస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డ్రైవింగ్ లైసెన్స్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ కోల్పుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, జేడ్పీటీసీ బీరు మల్లయ్య, బీఆర్‌ఎస్ పట్టణ కమిటి అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, వార్డుల కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

చౌటుప్పల్ : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దండుమల్కాపురం, ధర్మోజిగూడెం గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ప్రజాప్రతినిధులు, స్థానికులు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో కలిసి స్థానిక సమస్యలను పరిశీలించారు. అదే విధంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి సమస్యపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నిక తర్వాత గ్రామాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్నారు. ప్రజానీకానికి కావాల్సిన అభివృద్ధి, సంక్షేమంపై నిరంతరం ఆలోచించే బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్‌గౌడ్, పంచాయితీ సెక్రటరీ రమాదేవి, ఉపసర్పంచ్‌లు మల్కాజిగిరి కృష్ణ, రామకృష్ణారెడ్డి, నాయకులు కొంతం దామోదర్‌రెడ్డి, సింహాచలం, మస్తాన్‌బాబు, శ్రీధర్‌గౌడ్, భూదేవి, విజయ్‌కుమార్, బల్వంత్‌రెడ్డి, శ్యామ్‌సుందర్, సాయికిరణ్, అనిల్‌కుమార్, సునీత, మీనమ్మ, వరమ్మ, గణేష్ పాల్గొన్నారు.



సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

యాదవులకు ప్రాధాన్యం ఇవ్వాలి

మోత్కూరు : అన్ని రాజకీయ పార్టీలు యాదవులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని అఖిల భారత యాదవ మహా సభ జిల్లా అధ్యక్షుడు చుక్కల సత్యనారాయణ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో అఖిల భారత యాదవ మహా సభ ఆత్మీయ సమ్మేళనం జంగ శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి రాజకీయ పార్టీ యాదవుల జనాభా ప్రాతిపదికన సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అఖిల భారత యాదవ మహా సభ జిల్లా గౌరవ అధ్యక్షుడు ముక్కంల దుర్గయ్య యాదవ్, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు ఆనంద్ యాదవ్, యూత్ అధ్యక్షుడు ముక్కెర సతీష్, రాష్ట్ర కార్యదర్శి మంటెపల్లి సతీష్ యాదవ్, పాక సింహాద్రి, వెంకన్న, మల్లయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

యాదగిరిగుట్ట: బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం ఆలేరు మండలం రాఘవపురం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కుడుదుల ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వస్పరి మల్లేష్, బీజేపీ గ్రామశాఖ అధ్యక్షులు మేకల శ్రీనివాస్, టంగుటూరుకు చెందిన జూకంటి సత్తయ్య, కల్లెపు శ్రీనివాసులు, మారోజు స్వామి, బండి సభిత, ఎగ్గిడి మంజుల, రాజాపేట మండలం నెమిలెకు చెందిన రజక సంఘం అధ్యక్షుడు పిడిశెట్టి మమి, ఉపాధ్యక్షుడు సట్వొల్ల సత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరిమడ్ల కొండయ్యలతో పాటు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్‌గౌడ్, జిల్లా నాయకులు రాములు, సర్పంచ్ శ్రీరాంప్రసాద్, ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్, బీఆర్‌ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు గడ్డమీది రవీందర్‌గౌడ్, ఆయా గ్రామశాఖ అధ్యక్షులు ఎండీ యాకూబ్, వెంకటేశ్వర్లు, కరికే మల్లేష్ పలువురు నాయకులు తదితరులున్నారు.



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

చీరల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలి

సంస్థాన్ నారాయణపురం: బతుకమ్మ చీరల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ కృష్ణ , ఎంపీడీఓ రాములు అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, వీఓఏ, రేషన్ డీలర్లు సమన్వయంతో పంపిణీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ రాములు , ఎంపీఓ నర్సింహ రావు, ఏపీఎం యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): బతుకమ్మ చీరల పంపిణీపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, రేషన్ డీలర్లకు, వీఓఏలకు అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, ఎంపీడీఓ బండారు యాదగిరి, ఎంపీఓ పద్మావతి, ఏపీఓ పక్కీరయ్య తదిత రులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : బతుకమ్మ చీరల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ చీరల పంపిణీ పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఆత్మకూర్(ఎం) : మాట్లాడుతున్న ఎంపీపీ

తుర్కపల్లి: బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్, మండల ప్రత్యేక అధికారి శ్యామ్ సుందర్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో డీలర్లు, గ్రామ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేశ్యనాయక్, ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు, ఏపీఎం యాదగిరి పాల్గొన్నారు.

చిన్నకొండూర్ రోడ్డును విస్తరిస్తాం

చౌటుప్పల్ : చిన్నకొండూర్ రోడ్డును వెడల్పు చేసి పూర్తిస్థాయిలో విస్తరిస్తామని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మంగళవారం మున్సిపల్ పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్నకొండూర్ రోడ్డును పూర్తిస్థాయిలో విస్తరించాలని, గాంధీపార్కులో మహాత్మాగాంధీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని, నాగుల కుంటను ఆధునీకరించి ఆక్రమణలను తొలగించాలని, ఇబ్బందిగా మారిన సర్వీస్ రోడ్డు సమస్యలు పరిష్కరించాలని, నూతన మున్సిపల్ భవనాన్ని నిర్మించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణం చేసిందన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు, ఎండీ.బాబాషరీఫ్, లింగస్వామి, రాజ్యలక్ష్మి, మల్లేష్, విజయలక్ష్మి, వనజ, నాగరాజు, మంజుల, సైదులుగౌడ్, హిమబిందు పాల్గొన్నారు.

సమాధులను తొలగించేందుకు ఏకగ్రీవ తీర్మానం

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గుండ్లపల్లి శివారులో ఉన్న స్మశాన వాటికలోని సమాధులు తొలగించేందుకు గ్రామస్తులంతా మంగళవారం సమావేశమై ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేశం, పెంటయ్య, సూదగాని పెద్ద రాజాలు, యాదగిరి, బాలరాజు, శ్రీనివాస్‌రెడ్డి, జోగయ్య, యాదగిరి, బాల్‌నర్సయ్య, పబ్బాల నర్సింహులు, పల్లెపాటి నర్సింహ, దూశెట్టి హరిశంకర్, ఉపేందర్, ఆలేటి కృష్ణ, బొజ్జ సాంబేష్, బండి అనిల్ తదితరులున్నారు.

సోషల్ ఆడిట్ బృందానికి సహకరించాలి

ఆత్మకూరు(ఎం): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై మండలంలో నిర్వహించనున్న సోషల్ ఆడిట్ సామాజిక బృందానికి సహకరించాలని ఎంపీడీఓ బండారు యాదగిరి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈజీఎస్ సిబ్బంది సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, ఎస్ఆర్‌పీ ప్రదీప్ కుమార్, ఎంపీఓ పద్మావతి, ఏపీఓ రమేష్ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తేనే బిల్లులు కడతాం



మాట్లాడుతున్న ఎంపీపీ చీర శ్రీశైలం

యాదగిరిగుట్ట రూరల్: గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తేనే పంచాయతీలకు సంబంధించి విద్యుత్ బిల్లులు కడతామని పలువురు సర్పంచ్‌లు అన్నారు. సోమవారం ఎంపీపీ చీర శ్రీశైలం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ.. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కడి వేసిన గొంగడి అక్కడే ఉన్నాయన్నారు. వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు తమ సమస్యలను చెప్పుకోవడానికి విద్యుత్ ఏఈ కి ఫోన్ చేస్తే కనీస సమాదానం ఉండదన్నారు. రెవెన్యూ పరిధిలో సర్వే పనుల కోసం దరఖాస్తు చేసుకున్న పట్టించుకోవడం లేదని పలువురు సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ చీరలు మండలానికి వచ్చాయని నేటి నుంచి ప్రతి గ్రామంలో మూడు రోజుల పాటు చీరలను పంపిణీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా క్రీడా ప్రాంగణాలు పూర్తయిన గ్రామాలకు, యువత ఆడుకోవడానికి, స్పోర్ట్స్ కిట్స్, క్రికెట్ కిట్, వాలీబాల్ కిట్, టీషర్టులు వచ్చాయని, వాటిని వెంటనే పంపిణీ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీఓ చంద్రశేఖర్, సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, ఈదులకంటి భాస్కర్, పుల్లయ్య, కవిత, ఆరె స్వరూప, మొగిలిపాక తిరుమల, యాదయ్య పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

మోత్కూరు : మోత్కూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ రామ్‌ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాల సీపీఎం కార్యదర్శులు గుండు వెంకటనర్సు, మద్దెపురం రాజు, బుర్ర అనిల్‌కుమార్, జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, రాములు, ప్రభాకర్, చంద్రయ్య, రమేష్, నర్సింహ పాల్గొన్నారు.



మోత్కూరు : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో..

అడ్డగూడూరు : మోత్కూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎందుట బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాయల భాస్కర్, గడ్డం సోమన్న, గూడెపు పాండు, సమ్మయ్య, బిక్షం ,వెంకన్న, ఇద్దయ్య, లింగయ్య, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

ఆలేరురూరల్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు సంగి నవీన్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి కార్తీక్, సోమరుషి, సంగి రంజీత్, నరేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలని రాస్తారోకో

రామన్నపేట: పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రామన్నపేటలో బీసీ సంఘం, బీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకోను నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, మండల బీఎస్పీ అధ్యక్షుడు మేడి సంతోష్‌కుమార్‌లు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుంటే వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామన్నారు. కార్యక్రమంలో మండల బీఎస్పీ మహిళా విభాగం అధ్యక్షురాలు కక్కిరేణి శిరీష, గట్టు రమేష్, బందెల అనిత, మేడి నరేష్, మాదం లింగస్వామి, మహేష్, నర్సింహ, భాస్కర్, రమాదేవి, ఉదయ్‌శ్రీ, కృష్ణవేణి పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

వలిగొండ : పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ మండలకమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రావుల పద్మా రెడ్డి, పడమటి జగన్‌మోహన్ రెడ్డి, దంతూరి సత్తయ్య, బందారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, మైసొల్ల మత్స్యగిరి, మంద నరసింహ, శ్రీనివాస్, ఎలిమినేటి వెంకటేశం, రాములు పాల్గొన్నారు.

ఆలేరులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

యాదగిరిగుట్ట: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. తుర్కపల్లి మండలం బద్దుతండాకు చెందిన మాజీ ఉపసర్పంచ్ రమేష్‌నాయక్, సీనియర్ బీఆర్‌ఎస్ నాయకులు దీవుల నాయక్, హనుమంత్, యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, దేవేందర్‌లతో పాటు పలువురు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో సాన్నాయిల రఘు, సుధాకర్ నాయక్, హనుమంత్ నాయక్ పాల్గొన్నారు.

మంత్రికి వినతి

వలిగొండ : మండలంలోని పులిగిల్ల ఆవాస గ్రామంగా ఉన్న గోలీగూడెంను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ప్రకటించాలని కోరుతూ ఆ గ్రామ ప్రజలు మంగళవారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో తిరుమల రెడ్డి, కొలను వెంకట్ రెడ్డి, కొంతం ప్రభాకర్ రెడ్డి, కందాడి అనంత రెడ్డి, యాదయ్య, రాములు,శ్రీధర్, రాం రెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మహేందర్ రెడి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన

రామన్నపేట: ఐదు శాతం ఐఆర్ ప్రకటించడాన్ని నిరసిస్తూ రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జిల ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమాల్లో యూఎస్‌పీసీ నాయకుడు కంచి రవికుమార్ , ఆ పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు తిరుమల్‌రెడ్డి, ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, సోని, మట్టారెడ్డి, శ్రీనివాస్, రాయపాటి, గీతా, శ్రీనివాస్, విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులతో, ఉద్యోగులతో చర్చించకుండా మధ్యంతర భృతి కేవలం 5శాతం ప్రకటించడాన్ని నిరసిస్తూ పలువురు ఉపాధ్యాయులు మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరవిందరాయుడు, దర్శనం వెంకన్న, జయరావు, ఎర్రబెల్లి నాగమల్లు, జూకంటి కరుణాకర్, అశోక్‌రెడ్డి, దేవినేని మంజుల, హరితహరియంట్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

తుర్కపల్లి: మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు చిన్నలక్ష్మపూర్, దత్తాయపల్లి, గోపాల్‌పూర్, ఇబ్రహీంపూర్, కొండాపూర్, దెయ్యంబండ తండ, మాధాపూర్, మల్కాపూర్, నాగాయపల్లి, రుస్తాపూర్, శ్రీనివాస్‌పూర్, తిర్మాలపురం, వాసాలమర్రి, వేల్పుపల్లి, వెంకటాపూర్ గ్రామాల మత్స్య సొసైటీలకు చేప పిల్లలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్యామ్‌సుందర్, ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ ఇన్నారెడ్డి, మత్స్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక

మోత్కూరు : మోత్కూరు మండలం పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జోనల్ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అగ్గిరాములు, పీఈటీ రామాంజమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లాంగ్ జంప్‌లో జటంగి శ్రావణి , ఖోఖోలో పర్వతగిరి అక్షయ ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మినర్సింహ రెడ్డి, సర్పంచ్ మల్లేష్, స్కూల్ కమిటీ చైర్మన్ గణేష్, ఉపాధ్యాయులు లింగమల్లు, స్వప్న, నాగలక్ష్మి, వీరాచారి, కిష్టయ్య, నరేష్, ఉప్పలయ్య, కృష్ణవేణి అభినందించారు.

జిల్లా స్థాయి పోటీలకు..

తుర్కపల్లి: భువనగిరిలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో తుర్కపల్లి మండలం రాంపూర్‌లోని మోడల్ స్కూల్ విద్యార్థులు అండర్ –14, అండర్ –17 విభాగంలో పాల్గొని ప్రతిభ చూపినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మధుప్రకాశ్ మంగళవారం తెలిపారు. ఎంపికైన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లె రమేశ్‌రెడ్డిని తదితరులు అభినందించారు.

జిల్లా స్థాయి పుట్‌బాల్ పోటీలకు..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మనీష, తరుణి, మేఘన, నిహారిక, మహాలక్ష్మి, సంవలిత, అంకితలు 67వ పాఠశాల స్థాయి అండర్ –17 పుట్‌బాల్ పోటీలలోఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయికి ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి, పీడీ భావన మంగళవారం తెలిపారు.

తైక్వాండో పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

భువనగిరి : పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో స్థానిక జీనియస్ హైస్కూల్స్‌కు చెందిన విద్యార్థులు గోల్డ్ మెడల్స్, ఐదు సిల్వర్ మెడల్స్, ఒక కాంస్య పతకాన్ని సాధించారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్ మెమొంటోలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ థామస్ చాకో, అకాడమిక్ కో ఆర్డినేటర్ జేయషే పటేల్, ఏఓ రవి, తైక్వాండో మాస్టర్ శ్రీకాంత్, పీఈటీ చంద్రం, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రుణమాఫీ చేయాలని వినతి

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో రుణమాఫీ అమలు చేయడం లేదని ఆ గ్రామ రైతులు మంగళవారం చందుపట్ల పీఏసీఎస్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరపతి సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

వాటర్ క్యాన్ల పంపిణీ

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎం.ఎ ఎజాజ్, మండల యూత్ అద్యక్షుడు కలకుంట్ల లోకేష్, జూకంటి సంపత్, కర్రె అజయ్, విక్రమ్, పర్రె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : అలంపూర్ నుంచి ఈ నెల 7న మంద కృష్ణ మాదిగను చేపట్టబోయే మాదిగల విశ్వరూపం మహా పాద యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవేందర్, సందేల శ్రీనివాస్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా బాలు

వలిగొండ : యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా మండలంలోని టేకులసోమారం గ్రామానికి చెందిన చేగూరి బాలు ను నియమిస్తూ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె జహంగీర్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో వెలిమినేటి సురేష్, అవైస్ చిస్తీ ఉన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

సంస్థాన్ నారాయణపురం: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5 నుంచి చేపట్టనున్న సమ్మె నోటీసులను మంగళవారం ఎంఈఓ కార్యాలయ అధికారికి అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు దోనూరి నర్సిరెడ్డి, సంఘం మండల అధ్యక్షురాలు చింతకింది చంద్రమ్మ, అమృత, స్వరూప, యాదమ్మ, ముత్తమ్మ పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలని ధర్నా

భువనగిరి రూరల్ : బీఎన్ తిమ్మాపురంలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బాధిత రైతులు మంగళవారం ప్రాజెక్టు పనులను నిలిపివేసి ధర్నా చేశారు. కార్యక్రమంలో వల్దాస్ రాజ్ కాలభైరవ, జిన్న కృష్ణ, శ్రీను, గండయ్య, పిన్నం పాండు, గణేష్, బాలయ్య, నరేష్, దేవేందర్ పాల్గొన్నారు.

రామచంద్రయ్యకు నివాళి

గుండాల : వ్యాయామ ఉపాధ్యాయుడు అన్నపూర్ణ రామచంద్రయ్య ఇటీవల మృతి చెందాడు. మంగళవారం ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ షర్ఫోద్దీన్, ఆల్దా డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా, మాజీ ఎంపీటీసీ సూదగాని రామచంద్రయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాధవరెడ్డి, సుధాకర్, చిందం ప్రకాష్, బాలలింగం, కనకారెడ్డి, ఆవుల వెంకన్న, నర్సింహ చారి, సిరాజ్‌ద్దీన్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకే కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలి

అడ్డగూడూరు : తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ స్థానికులకే ఇవ్వాలని పీఏసీఎస్ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నపడిశాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు తీగల గోవర్ధన్‌రెడ్డి , ముసుకు భిక్షం రెడ్డి , అంబటి భాస్కర్, మాజీ ఎంపీటీసీ చెన్నయ్య, శ్రీను భైరాములు, చంద్రయ్య, వెంటకట్ రెడ్డి, పెదగట్టయ్య, యాదయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

బీబీనగర్: మండలంలోని మాదారం తండా గ్రామంలో నిర్మిస్తున్న దుర్గామాత ఆలయానికి జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి మంగళవారం రూ.లక్ష 50వేలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలివేలరాంరెడ్డి, మాజీ సర్పంచ్ లింగ్యానాయక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా మహేందర్ యాదవ్

వలిగొండ : కబడ్డీ జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా మండలంలోని ఎం. తుర్కపెల్లికి చెందిన బుర్ర మహేందర్ యాదవ్ ఎన్నికయ్యారు.